ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★

Regd. A 309

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానికంగా	పోస్టుద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు 28—00	28—00	35—20
అర్ధ సంవత్సరానికి	రు 12—00	15—00	18—60
మూడు నెలలకు	రు 6—25	8—00	9—80

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110819

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంః వరకు కాలం అంః 18	4—00
కంట్రాక్టు 100 అంః 12 నెలలకు ,,	8—00
కంపెనీలు టెండర్లు కోర్టు నోటీసులు ,,	6—00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,	4—00

సంపుటి 4 : సంచిక 98 * సికిందరాబాద్ 9-1-1964 గురువారం * 6 పేజీలు : 7 నయాపైసలు

బ్యాంకుల జాతీయకరణకంటె ప్రధానసమస్యా ధరల అదుపుదల

వీపయ నిర్ణయ సభలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వివరణ

వినియోగవస్తువుల పరిశ్రమలను రాష్ట్రాలు చేపట్టితే తగు సహాయం చేయడానికి

కాంగ్రెస్ కార్యవర్గం 7 స్థానాలకు 13 మంది అభ్యర్థుల పోటీ

నలుగురు వ్యక్తుల నామినేషన్ల ఉపసంహరణ

గోవిందఘనగర్ జనవరి 8 (పి టి ఐ)

ఈ నెల 11వ తేదీ కార్యవర్గంలోని ఏడు స్థానాలకు రేపు జరగనున్న ఎన్నికలలో మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు

తక్కిన 18 మంది సభ్యులను అధ్యక్షుడు నామినేట్ చేస్తారు

నేడు స్థానాలకు 17 మంది నామినేషన్లు దాఖలు చేశారు నలుగురు పోటీ నుండి ఉపసంహరించుకున్నారు పోగా దిగువ పేర్కొన్న సభ్యుల మధ్య పోటీ జరుగుతుంది

డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ వై బి చవాన్ శ్రీ విఠల్ గట్టాయక్ శ్రీ [illegible] శ్రీ మోహన్ ధారియా, శ్రీ హరిభాయ్ జి, శ్రీ కె డి మాలవీయ, శ్రీ మఠాధిపతి శ్రీ జాగ్రి శ్రీ సి బి గుప్త శ్రీ కె హనుమంతయ్య శ్రీ శ్యామ నందన మిశ్రా.

ప్రస్తుతం హోదాగా ఉన్న 662 మంది ఏ ఐ సి సి సభ్యులు వోటింగులో పాల్గొంటారు ఏ ఐ సి సి మొత్తం సభ్యులు 667 మంది,

వోటీదారులలో ఒకరైన శ్రీ శ్యామ నందన మిశ్రా విషయ నిర్ణయ సభలో మాట్లాడుతూ ప్రతినిధులలో "అధికారవిస్టు" ఒకటి పంచిపెట్టడం జరుగుతున్నదని వోటర్లపై ఈ విధంగా ప్రభావం చేయడం అక్రమమని చెబుతూ తన తీవ్ర ఆక్షేపణను తెలియజేశారు

సంసిద్ధంగా ఉన్నట్టు ప్రకటన

ప్రజాస్వామ్య, సోషలిజం తీర్మానంపై చర్చ పరిసమాప్తి: నేడే శ్రీ శాస్త్రి సమాధానం

గోవిందఘనగర్ జనవరి 8 (యు యస్. ఐ.)

బ్యాంకుల జాతీయకరణ నేడు ప్రధాన సమస్య కాదనీ నానాటికీ పెరుగుతున్న ధరలను లెక్కలోకి రాకుండా నిలిపివేయగా ఉన్న ధనాన్ని ఎలా అదుపులో పెట్టడమన్నదే ప్రధాన విషయమనీ విషయనిర్ణయ సభలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు వక్కాణించారు.

ప్రజాస్వామ్యం-సోషలిజం తీర్మానంపై విషయ నిర్ణయసభ చర్చలో శ్రీ కృష్ణమాచారి జోక్యం చేసుకొని మాట్లాడుతూ వినియోగ వస్తువుల పరిశ్రమలను వెనకొల్పడానికి రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించే పక్షంలో ఆర్థిక సహాయం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు.

అవినీతిని అందరేపే సహాయాన్ని ప్రజాశక్తి వ్యవస్థలో కలపవద్దని తాను ప్రజాశక్తి సంఘాన్ని కోరగలనని కూడా ఆయన చెప్పారు

రాత్రి 12 గంటలతర్వాత శ్రీ కృష్ణమాచారి 30 నిముషాలపాటు ప్రసంగించారు

ప్రజాస్వామ్యం సోషలిజం తీర్మానంపై అర్థరాత్రి (శ్రీ) టి.టి. కృష్ణమాచారి ప్రసంగించిన తర్వాత, విషయనిర్ణయ సభ సమావేశం రాత్రి 1—05 గంటలకు ముగిసింది

రేపుఉదయం శ్రీలాల్ బహదూర్ శాస్త్రి చర్చకు సమాధాన ఇచ్చిన తర్వాత తీర్మానం పై వోటింగ్ జరుగుతుంది

నేడే తీర్మానం ఆమోదం

వరకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రేపు సమాధానం ఇచ్చిన అనంతరం తీర్మానాన్ని ఆమోదించడ జరుగుతుంది

ఈ తీర్మానం పై విషయనిర్ణయ సభలో ఇంపవరకు 24 గంటల సేపు చర్చ పాగింది దాదాపు 40 మంది సభ్యులు ప్రసంగించారు.

కుతుబ్ మినార్ అసలు పేరు విష్ణుధ్వజం

న్యూఢిల్లీ, జనవరి 8 (పి టి ఐ)

ఢిల్లీలోని కుతుబ్ మినార్ వాస్తవానికి క్రీస్తుకు పూర్వం 280 సంవత్సరాలకు పముద్రగుప్తుడు నిర్మించిన నక్షత్ర వేధశాల ధ్వజస్తంభమని చరిత్రకారుల బృందం పరిశోధనలో తెలింది.

కుతుబ్ మినార్ అసలు పేరు విష్ణుధ్వజం ఆ ప్రక్కనే ఉన్న ఇనుప స్తంభంపై నున్న బ్రాహ్మీ బట్టి కుతుబ్ మీనార్ అసలు పేరు విష్ణుధ్వజమని తెలిసింది.

బుద్ధుని జనవంక్రీస్తుకు పూర్వం 543 సంవత్సరంలో వెన్న సింహళ వాడు, 488 లో నన్ని చైనా వాడు రెండూ తప్పేనని, వాస్తవానికి బుద్ధుడుజన్మించింది క్రీస్తుకు పూర్వం 1878 సంవత్సరంలోనని, నిర్వాణం పొందింది అజాతశత్రువు రాజ్య పరిపాలన ప్రారంభించిన నిమిదవ నాట అనికూడా ఈ చరిత్రకారులు తెల్పారు.

అండమాన్‌లో అమెరికా సైనిక స్థావరాలు ఉన్నవట

పెకింగ్ పత్రిక విమర్శ

న్యూఢిల్లీ జనవరి 8

అండమాన్, నికోబార్ దీవులలో అమెరికా సైనిక స్థావరాలు ఏర్పరచినదని గత నెల 29వ తేదీ పీపుల్స్ డెయిలీ సంచికలో వెలువడిన ఒక వ్యాసంలో చైనా విమర్శించింది అమెరికా నౌకదళం, మదరాసు కొంటాయి, కలకత్తా రేవులు సందర్శించగలవని కూడా చైనా విమర్శించింది ఈ తరహా పనులన్నీ కేవలం సత్యదూర మైనవని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ఖండించారు

శాసన సభ్యుల జీతాల బిల్లుకు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్, జనవరి 8

రాష్ట్ర శాసన సభ్యుల జీతాలను నెలకు 150 రూపాయల నుండి 250 రూపాయలకు పెంచేందుకు, రాష్ట్ర గవర్నర్ తన ఆమోదాన్ని యిచ్చారు

చెక్ న్యాయ శాఖ మంత్రి నేడే ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ జనవరి 8 (పి టి ఐ)

చెకోస్లోవేకియా న్యాయ మంత్రి డాక్టర్ అలాయిస్ న్యూమన్ భారత ప్రభుత్వ ఆహ్వానం, రెండు వారాల పాటు పర్యటించడానికి రేపు ఇక్కడికి వస్తున్నారు

బడ్జెట్ సత్ఫలితాలు !

గోవిందఘనగర్ జనవరి 8 (పి టి. ఐ)

(ందటి బడ్జెట్ తరువాత తనకు కూడా గడవట, కష్టంగా వున్నదని మాజీ గవర్నరు కేంద్ర మంత్రి వేడి క్డ ఆన్నారు

పుస్తక రచన వంటి తాని ద్వారా తన ఆదాయాన్ని పెంచుకోవలసి వస్తోందని, తన పరిస్థితే యీవిధంగా ఉంటే ఇక సామాన్య ప్రజల కష్టాలను ఊహించవచ్చునని విషయ నిర్ణయ సభలో సోషలిజం, ప్రజాస్వామ్య తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ ఎన్. వి గాడ్గిల్ అన్నారు.

ప్రధాని నెహ్రూ ఆరోగ్యం మెరుగుదల

భువనేశ్వర్ జనవరి 8 (పి టి ఐ)

రక్తపుపోటు సంతృప్తికరమైన స్థాయికి తగ్గిపోవడంతో ప్రధాని నెహ్రూ పరిస్థితిలో నేటిరాత్రి మరికొంత మెరుగుదల ఏర్పడింది

శ్రీ నెహ్రూ తాను పార్శ్వంలో కొంచెం పొడసూపిన బలహీనత క్రమముగా మెరుగౌతున్నదని డాక్టర్లు జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు

ఇదివరకే ఇక్కడఉన్న డాక్టర్ కె యల్ విగ్, కర్నల్ ఎం ఎస్ రావు తాజాగా శ్రీ నెహ్రూను పరీక్షించారు నిమిత్తం మరికొందరు డాక్టర్లు ఎస్. బి రాయ్, డాక్టర్ బలదేవ్ సింగ్ ఢిల్లీ నుండి విమానంలో వచ్చారు

శ్రీ నెహ్రూ నేడు పగలు విశ్రాంతి తీసుకున్నారు ఆయన ఉల్లాసముగా ఉన్నారు కొంతకాలం, పత్రికా పఠనములో గడిపారు

నిన్న టికంటె నేడు శ్రీ నెహ్రూ ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపించినదని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ఏ టి ఐ విలేకరులతో అన్నారు.

శ్రీ నెహ్రూ ఈ నెల 10వ తేదీ ఢిల్లీకి తిరిగి వెడతారని కాలాన్కాలికంగా నిర్ణయించినట్టు డాక్టర్ నయ్యర్ పేర్కొన్నారు

[illegible] విషయ నిర్ణయ సభలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటించగా సభ్యులు హర్షధ్వానాలు చేశారు

శ్రీ నెహ్రూ మరి గమనాన్ని రాత్రి మంచిగా నిద్ర పోయారు నేటి ఉదయం శ్రీ కె కామరాజ్ చూడడాని వచ్చినప్పుడు ప్రధాని తిల్లువలెనా ఉన్నారు

ఎడమ పార్శ్వం అవయవాలు కొంత బలహీనంగా ఉన్నట్టు నేటి మధ్యాహ్నం 2 గంటలకు వెలువడిన ప్రకటనలో తాజా సారిగా పేర్కొన్నారు. కాని ఈ బలహీనత మెరుగవుతున్నదని ఆ ప్రకటన పేర్కొనింది

అయితే ఆ అవయవంలో శ్రీ నెహ్రూకు రక్తపు పోటు ఎక్కువగానే ఉంది కాని సాయంత్రానికి రక్తపు పోటు తగ్గింది.

మామూలుగా భోజనం

శ్రీ నెహ్రూ నేడు సత్తిశా పలకలో కొంతకాలం గడిపారు ఎవ్వరి సహాయత లేకుండా స్వయంగా భోజనం చేశారు. నిన్న మాత్రం భోజనంచేసేటప్పుడు శ్రీమతి ఇందిరాగాంధీ సహాయం చేయవలసివచ్చింది

నేడు పగటిపూట శ్రీ నెహ్రూ కాలాన్నంతా పడుకొని ఉన్నారు అయితే అప్పుడప్పుడు దిండుకు ఆనుకొని కూర్చున్నారు.

ఢిల్లీనుండి వచ్చిన డాక్టర్లు గదిలో ప్రవేశించినప్పుడు "మీకు చాలా శ్రమ కలుగుతున్నదా" అని శ్రీ నెహ్రూ అన్నారని చెబుతున్నారు.

[illegible] నేడు ఉదయం [

పంచాంగం

గురువారం

9-1-1964

శ్రీ శోభకృతు సంవత్సర మార్గశిర పుష్య (యుగళి) కృష్ణ దశమి వగలు 8-18 వరకు. విశాఖ పూర్తి. వర్జ్య వగలు 11-49 మొదలు 1-37 వరకు, దుర్ముహూర్తి.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు కేళి, ప్రీతిమాలు విలకడ మానెలు కేళి కమపు ధరలు పెరుగు సూచన లున్నవి

రైతులకు:- దున్నకమును కావులు త్రవ్వుటకు, చెట్లు నాటుటకు, కోతలకు, మంచిది.

మంచి చెడ్డలు:- ప్రయాణాలకు, దస్తావేజులు వ్రాయుటకు, కాంట్రాక్టులు అగ్రిమెంట్లకు, డబ్బు లావాదేవీలకు సరకు కిరీదు చేయుటకు, అమ్ముటకు బంధుమిత్రులతో వ్యవహరించుటకు పెట్టుబడులకు, గవర్నమెంటు ఆఫీసు పనులకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు :- 3-6 2

ఆంధ్రభూమి

గురువారం, 9 జనవరి, 1964

పాత మనస్తత్వం నుండి కొత్త విధానం?

నోపంధునగర్ కాంగ్రెస్ మహా సభలు యింకా ముగియలేదు; నిర్ణయాలు, తీర్మాన పాఠాలు అభిప్రాయ ప్రకటనలు, ఘాటైన విమర్శలు-వీటన్నింటి నుండి చివరకు ఎటువంటి గమ్యం అవిష్కరింప బడుతుందో గాని, యింతవరకూ గాలిబాటం చూస్తే కాంగ్రెస్ పార్టీని అదోమయం వదిలినట్లు లేదు. మహాసభ పొధించబోయేదీ అంతగా ఉండదని పిస్తుంది.

కాంగ్రెస్ పెద్దల అలవాట్లు పాతవి; ప్రవర్తన పాతదే; మనస్తత్వం ఎప్పటి వలెనే ఉన్నది. కాని, అభిలాషలు మాత్రం గంభీరమైనవి ప్రకటిస్తున్నారు. పార్టీలో ఒక బలమైన ముఠా ఉన్నది. వారి ఆశయాలు వామపక్ష నియంతృత్వానికి దగ్గిరగా ఉన్నాయి. ప్రజాస్వామ్యం అనే మాటను లాంఛనంగా వల్లిస్తూ, ప్రజాస్వామ్యపు అయువుపట్లను మాత్రం నొక్కివేయాలని ఆముఠా తాపత్రయ పడుతున్నది. పంచ భూతాలనూ జాతీయం చేసివేయాలని బాళ్ళ పట్టుదల. లోతు పాతులు తెలియని ప్రజా సామాన్యాన్ని సులభంగా ఆకర్షించే నినాదాలను ఆయుధాలుగా చేసుకుని, పార్టీ యంత్రాంగాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్నారు. ఈ ముఠాను మినహాయిస్తే తక్కిన వారిలో రకరకాల వాళ్లున్నారు. బహిరంగంగా సోషలిస్టు నినాదాలను సమర్థించినా, అదొక వ్యూహం మాత్రమే మరికొందరు తటస్థులు. గాలి ఎటువీస్తే అటు ఊగుతూంటారు.

అదీ దృశ్యం. ఈ మూడు వర్గాలకూ సమన్వయం ఎలా సాధ్యమవుతుంది?

దివ్యంగా అలంకరించబడిన సభా మందిరాలలో, రత్న కంబళ్ళపై ఆసీనులై, బాలీసులకు చేరబడి, సోషలిజమ్ గురించి ప్రగల్భాలు పలకడం కొంచెం ఎబ్బెట్టుగానే ఉంటుంది. ఐతే కాంగ్రెస్ మహాసభలపైన ప్రతిసారీ లక్షలకొద్దీ ధనం వెచ్చించడం మొదటి నుండీ ఆచారంగా వస్తున్నది. మంచినీళ్ల ప్రాయంగా ధనాన్ని ఖర్చు పెట్టి మూడురోజుల ముచ్చట కోసం మహాభవనాలను నిర్మిస్తారు శిల్పులనూ చిత్రకారులనూ రప్పించి శోభాయమానంగా అలంకరణ చేయిస్తారు. మహామహా ముఖ్యులు, అతి ముఖ్యులు, శుద్ధ ముఖ్యులు సగం ముఖ్యులు, బొత్తిగా అముఖ్యులు — యీ విధంగా విభజించి బసపర్వాట్లు జరుగుతాయి.

ఇవన్నీ కాక, యీసారి గోపబంధునగర్ లో కాంగ్రెస్ సేనా వాహిని కోసం కత్తులనూ, గ్లాసులనూ, పళ్లేరాలు, చెంచాలు వగైరాలనూ ప్రత్యేకంగా కొత్తగా ఉత్పత్తి చేయించి, వాటిపై సమావేశం ముద్రలు వేయించారట. ఇంగ్లండులో లార్డులకూ ఇండియాలో రాజులూ జమీందార్లకూ అలాంటి ప్రత్యేక ముద్రాంకితమైన సామగ్రి ఉంటుంది. అలాంటి విలాస వైభోగాల్ని విజయానంద్ పట్నాయక్ గారు యీసారి కాంగ్రెస్, సదస్యులకు కలిగించారు. పోపలిస్టు వైభవం అంటే అలా ఉండాలి!

కనీసం అత్యవసర పరిస్థితి సమయంలోనైనా యిలాంటి దుబారా ఖర్చును తగ్గించుకోవడానికి కాంగ్రెస్ వారు యిష్టపడలేదు. ఆ మాట పైకి అనేసి. విమర్శించినది ఒక్క మహావీరత్యాగి గారే. కాని, అరణ్యరోదనాన్ని వినిపించుకునేదెవరు?

ఒక్క కాంగ్రెస్ మహాసభపైన ఖర్చుపెట్టిన ధనంతో శాశ్వతమైన భవనాలు నిర్మించవచ్చు, ఈ వార్షిక సభలను ఎప్పుడూ ఒక్కచోటనే జరిపి, వాటికోసం భవనాన్ని నిర్మించుకుంటే, ఏటేటా యిన్ని లక్షల వృథా ఖర్చు తగ్గుతుందని ఎందరో విజ్ఞులు ఎన్నోసార్లు లోగడ సూచించారు. కాంగ్రెస్ పెద్దలు వినిపించుకోలేదు. హాలీవుడ్ సినిమా నిర్మాత సిసిల్ డిమెల్లీ నిర్మించే ఫిలిమ్ సెట్టు వంటిది. ప్రతిసారీ నిర్మిస్తే గాని కాంగ్రెస్ పెద్దలకు తృప్తి లేదు, అంత పెద్ద రంగస్థలం ఉంటేగాని వారికి ఉత్తేజం రాదేమో.

ఇతర ప్రజాస్వామిక దేశాల్లో రాజకీయ పార్టీలు యింత హడావుడి చెయ్యవు. బ్రిటన్‌లోని రెండు ప్రముఖ రాజకీయ పార్టీలూ తమ వార్షిక సమావేశాలను ఎల్లప్పుడూ బ్లాక్ పూల్, స్కార్ బరో-అనే రెండు పట్టణాలలోనే జరుపుకుంటాయి. నిరాడంబరంగా జరుపుకుంటాయి. శిల్పులూ చిత్రకారులూ వచ్చి అలంకరణలు చెయ్యరు. మనకంటే ఏన్నో రెట్లు ధనిక దేశం అది. స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్ పార్టీ యిలాంటి ఆడంబరాన్ని ప్రదర్శించిందంటే కొంత అర్థం ఉంది. తమకెంత ప్రజా సహకారం ఉందో బ్రిటిష్ వారికి రుజువుచేయడానికి, ప్రజలను ఉత్తేజ పరచడానికి అప్పట్లో యివన్నీ అవసరమయేవి. ఇప్పుడు ఎవరిని దిగ్భ్రాంతుల్ని చేయడానికి? ప్రజలకు కార్యాచరణ కావాలి గాని, కుంభమేళా ప్రదర్శనలు కావు. వేడుకకోసం అన్ని లక్షలు ఖర్చుపెట్టి సోషలిజమ్ ప్రబోధించడం హాస్యాస్పదం. మొగల్ సామ్రాజ్యపు చివరి దశలో సైనికులు బాలీసులపై పల్లకీలలో ఉపవిష్టులై నృత్యగాన వినోదాలు వెంటరాగా హుక్కా సేవిస్తూ యుద్ధరంగానికి వెళ్లేవారట. అందుకే జొన్నరొట్టెలు తినే దీక్షతో పోరాడిన మరాఠాసైన్యాల చేతుల్లో ఓడిపోయారు

కాంగ్రెస్ వారి అలవాటు, మనోధర్మం మారలేదు. అందుకే మహాసభ కార్యక్రమం కృతకంగా గోచరిస్తున్నది. ఒకప్రక్క సోషలిజమంటూ, మరొక ప్రక్క ఖద్దరు సర్వదా ధరించేవారికి తప్ప పార్టీలో సభ్యత్వం యివ్వకూడదనటారు. కావలసింది బాహ్యాచిహ్నాలా నిర్దిష్టమైన ఆశయాల అనుసరణా? పిలకలూ యజ్ఞోపవీతాలూ మూఢనమ్మకాలైనప్పుడు ఖద్దరూ గాంధీ టోపీ వైజ్ఞానిక చిహ్నాలవుతాయా? భారీ పరిశ్రమలని కాంక్షిస్తున్నా. అధునాతన ఆర్థిక సూత్రాలను వాంఛించినప్పుడు, యీ ఖాదీనియమం ఏరకపు ఆర్థిక సూత్రం? దానివల్ల దేశానికి ఏ విధంగా మేలు చేకూరుతుంది? ఖరీదైన విదేశీ మోటారు కారులూ విదేశీ బంగారు రిస్టువాచీలూ కలాలూ ఎయిర్ కండిషన్ గదులూ-నాయకులకు కావాలి. వాటికి నిషేధం లేదు. కాని ఖద్దరు మట్టుకు ధరించి తీరాలి! మిల్లు బట్టల ఉత్పత్తి పెరగాలి వాటిని ధరించే వారికి మాత్రం కాంగ్రెస్‌లో ప్రవేశం లేదు! మిల్లు యజమానుల విరాళాలు మట్టుకు అవశ్యం కావాలి!

కాంగ్రెస్ నాయకుల దృక్పథమంతా అంతర్యుద్ధాల పుట్ట ఒక ఘట్టం వద్ద వచ్చి ఆగిపోయారు. ముందు దారి వారికే తెలియడం లేదు. అందువల్ల సోషలిజమ్ నినాదాలను పట్టుకొని బ్రహ్మాండమైన కాహళీ ధ్వనులు చేస్తున్నారు మదీర్ఘమైన తీర్మానాలు రేపోమాపో విడుదల అవుతాయి. లక్షల మీద ధనం ఖర్చయింది కనుక, ఖరీదైన తీర్మానాలే ననాలి. వాటివల్ల కాంగ్రెస్‌లో ఆత్మపరీక్ష, తద్వారా ప్రవర్తనలో మార్పు వస్తాయా అంటే, అది వేరే విషయం.

క్యూబాకు బస్సులను అమ్మడానికే బ్రిటిష్ కంపెనీ నిర్ణయం

లండన్ జనవరి 8 (ఎ ఎఫ్.పి)

బ్రిటన్‌లోని ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను అవసరం వచ్చినప్పుడు తమకిష్టం వచ్చిన వారికి అమ్ముకుంటారని బ్రిటిష్ వాణిజ్యమండలి ప్రతినిధి ఒకరు గతరాత్రి ఇక్కడ అన్నారు.

బ్రిటిష్ సంస్థ నుండి 400 బస్సులు కొనుగోలు చేసుకోవడానికి క్యూబా ఆర్డరివ్వడం పట్ల అమెరికా ప్రగ్రహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు.

క్యూబాను బ్రిటన్ ఎన్నడూ కాయ్ కట్ చేయలేదనీ, ఈ వైఖరిని మార్చుకొనే అగత్యం కూడా లేదనీ ఆయన అన్నారు.

ఈ అమ్మకంపట్ల అమెరికా ప్రభుత్వ వ్యతిరేకతను ప్రస్తావిస్తూ ఈ బస్సులు కీలక ప్రాధాన్యమైనవి కావనీ ఏది ఏమైనప్పటికి రష్యాకు అమెరికా గోధుమ అమ్ముతున్నదని ఆయన అన్నారు.

అమెరికా వాణిజ్య మంత్రి ప్రకటన

క్యూబాకు బ్రిటన్ బస్సులనమ్మడం అమెరికాకు "వాకాశరం"గా ఉంటుందని భావిస్తున్నట్టు అమెరికా వాణిజ్య మంత్రి లూథర్ హాడ్జస్ అన్నారు.

ఈ బస్సులను హవానాకు తీసుకు వెళ్ళే పౌరులపై నిర్బంధాలు విధించే విషయాన్ని పౌరాయావాపాలన శాఖ నిర్ణయించాలని ఆయన అన్నారు.

సోవియెట్ పార్లమెంట్ ప్రతినిధివర్గానికి పాకిస్తాన్ ఆహ్వానం

కరాచి, జనవరి 8 (ఎ.పి)

పాకిస్తాన్‌లో పర్యటించవలసిందిగా సోవియెట్ పార్లమెంటు ప్రతినిధి వర్గాన్ని పాకిస్తాన్ ఆహ్వానించిందని అధికారిక్యా ప్రకటించారు.

12 మంది సభ్యులతోకూడిన పాకిస్తాన్ పార్లమెంటు ప్రతినిధివర్గం వచ్చే ఏప్రియల్ లో మాస్కోకు వస్తుంది. ఈ ప్రతినిధివర్గం మాస్కోవచ్చే తేదీలు తరువాత ప్రకటిస్తారు.

రాజకీయ పర్యావలోకనం

నాలుగవ ప్రణాళిక: రాష్ట్రంలో విద్యారంగ పథకాలు

నాలుగవ ప్రణాళికా కాలంలో వివిధ రంగాలలో చేపట్టవలసిన కృషిని నిర్ణయించేందుకుగాను రాష్ట్రప్రభుత్వం నియమించిన పరిశీలక సంఘాలలో విద్యా విషయాలపై మంత్రి తన నివేదికను అక్టోబరు నెలలో ముందు నివేదించింది. అది బృహత్తర నివేదిక నాలుగవ ప్రణాళిక మొత్తానికి ఖర్చుచేసేందుకు కాళ్ళాలి రంగానికి నిర్ణయించిన 450 కోట్లరూపాయలలో కనీసం మాటికి 70 వంతులకు సరిపడేదీని నిమిత్తం వినియోగం కాగలదనే ఆశయం యీ నివేదికలో వెల్లడి చారు ప్రాథమిక స్థాయి లగాయతు విశ్వవిద్యాలయ స్థాయివరకూ నిర్వహించదలచిన వివిధ కార్యక్రమాలకు యీ కేటాయింపు వినియోగపడవలసి ఉంటుంది విద్యారంగంలో పథకాలకు 90 కోట్ల రూపాయలు లభ్యమయేదీ, లేనిదీ నందే హాస్పదమైనా మొత్తం ఆశించినంత లభిస్తుందనే విశ్వసిద్దాం

అభ్యుదయ పథానికి వేయవలసిన పునాదివంటి విద్య విద్య పెరిగినవాడు అన్ని రంగాలలోనూ సమాజాభివృద్ధి త్వరితగతిని సిద్ధిస్తుంది అందుకే విద్యను "మనమీదట పెట్టిన పెట్టుబడి"గా పరిగణించడుతుంది మనకు అనాత్యాన్ని చాలా ఆలస్యంగా గుర్తించాం తర్వాతికూడా వివిధ పథకాలకు ఖర్చుపెట్టవలసినదబ్బు తిరిగి కేటాయింపుకు వచ్చినప్పుడు అన్ని పథకాలకంటె ముందుగా దెబ్బతినేది విద్యాపథకమే, క్రిందటి సంవత్సరం అలా జరిగింది పాలుగవ ప్రణాళికలో మాత్రం అలా జరుగకుండా విద్యాపథకాలకు నిర్ణయించిన మొత్తం ఆ ప్రణాళికా కాలంలో పాటికే వినియోగమయేటట్లు తప్పక చూడవలసి ఉంటుంది

ప్రాథమిక విద్య

విద్యా పథకాలలో నిర్బంధ ప్రాథమిక విద్యా పథకానికి అత్యంత ప్రాధాన్యత ఉన్నది పాలుగవ ప్రణాళిక పూర్తయ్యేనాటికి ఆరేండ్లకీ, పదకొండేండ్లకి మధ్య వయస్సులో ఉన్న బాల, బాలికలకు చాలామందికి ఇది వర్తిస్తుంది పాలురు మాటికి నూరుమంది, బాలికలు మాటికి కనీసం 80 మందిన్నీ, 1971వ సంవత్సరాంతానికి యీ నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం క్రిందకి రావాలని పరిశీలక సంఘం నిశ్చయించింది. దీని మేరకుమనూరు 80 కోట్ల రూపాయలు వినియోగించాలని సూచించడం కూడా ప్రశంసనీయమైన విషయం.

నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం మూడవ ప్రణాళికాంతానికి పూర్తిగా అమలుజరగాలని మనం ఆశించినప్పటికి ఉత్తరోత్తరా కేటాయింపు సొమ్ములో కోతరావటం వల్ల ఆ కార్యక్రమం సంపూర్ణంగా కొనసాగలేదు. అంతే కాకుండా సుశిక్షితులైన ఉపాధ్యాయులూ. ఉపాధ్యాయినులూ కూడా కరువైనారు కనుక యీ ప్రతిబంధకాన్ని తొలగించుకొనేందుకు ఇతోధిక సంఖ్యలో ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చేందుకు తగిన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేసుకోవాలి ఐతే యీ మూడు ఉమ్మడిప్రణాళికల వల్ల ఉపాధ్యాయులందరూ సుశిక్షితులు కాకపోవచ్చు అనప్పటికి శిక్షణసౌకర్యాలు చేయకతప్పదు పైగా స్త్రీవిద్యకూడా సమానమైన ఉద్దేశాలాలంటే అవసరమైనంత మంది ఉపాధ్యాయినులకు కూడా శిక్షణ గరపవలసి అవసరం, వారికి ఇతరసౌకర్యాలు కల్పించడం కూడా అవసరం.

సెకండరీ విద్య

నిజం చెప్పాలంటే సెకండరీ విద్యా భివృద్ధికి సంబంధించిన సమిష్టమైనవిధానం ఏదీ ఇంతవరకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించలేదు. వేలాది యువతీయువకులు సరైన సాంకేతిక శిక్షణ పొందలేకపోవడమో, కాలేజీస్థాయి విద్యాభ్యాసానికి తయారు కాలేకపోవడమో జరుగుతూ ఉండటంవల్ల రాష్ట్రంలో యీ విధానం విఫలమైనదని అని చెప్పక తప్పదు. ఆద్యంత భావిలో ఇటువంటి అసజయాలు కలుగకుండా ఉండేందుకు సెకండరీవిద్యా విధానాన్ని విస్తృతపరచటమేకాకుండా పరిష్కరం చేయవలసిన అవసరం ఉన్నది.

చిటికీ మాటికి బోధనా ప్రణాళికలు మారుతూ వస్తున్నాయి. శిక్షణపొందిన ఉపాధ్యాయుల కొరత తీరనే లేదు మొత్తంమీద సెకండరీ విద్యావిధానం పట్ల లక్ష్యశుద్ధి, ఆశయశుద్ధి అగుపడటంలేదు. ఈపరిస్థితిచక్కబడాలంటేవచ్చే ప్రణాళికా కాలంలో నిర్దిష్టలక్ష్యంతో పురోగమించేందుకు కృషిచేయాలి.

ఉన్నతపాఠశాలలూ, సెకండరీ పాఠశాలలూ స్థాపించేందుకు వదాన్యులను ప్రోత్సహించి భూరివిరాళాలు సేకరించాలి. సెకండరీ విద్యావిధానంపై జిల్లాపరిషత్తులకు ఉండే అధికారం వినియోగించడంలో అవసరపు రాజకీయాలు ప్రవేశించేందుకు అవకాశం ఉండకూడదు. ఉద్యోగుల నియామకం విషయంలోనూ, ఉపాధ్యాయులబదలాయింపుల విషయంలోనూ రాజకీయ వ్యక్తిగత ప్రమేయం ఉండకూడదు. ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం నిర్ణయించిన గ్రాంటులు ఉదారంగా ఉండాలి. పశాలలో అంటాలి. కాలేజి విద్యకు గాని, సాంకేతిక శిక్షణకుగానిలేక రెంటికీగానివిద్యార్థులను తరిఫీదు చేసేందుకు ప్రాథమికస్థాయిలో బహుళార్థసాధక పాఠశాలలనే ఇక ముందుకూడా నడపడంకాని లేకపోతే హయ్యర్ సెకండరీ పాఠశాలలను స్థాపించటంగాని మనకు అనువైన విధానం ఏదో ముందుగా స్పష్టంగా నిర్ణయించుకోవాలి ప్రధానమైన యీ లక్ష్యాలను సాధించేందుకు సక్రమమైన విధానాల నిర్ణయించాలి సెకండరీ విద్యావిధానానికి కేటాయించిన మొత్తంలో నడవవలసినంత కాలికా పాఠశాలలకే వినియోగించాలని పరిశీలక సంఘం సూచించడం ముదావహం

ప్రయోజనాలు ఎంతవరకు?

ఈ సంఘం నివేదికలో విద్యా ప్రణాళికలకు సమాత్రం సొమ్ము చొప్పున ఖరు చెయ్యాలో కేర్కొన్నారు కాని దానివల్ల నిర్దిష్టంగా కావలసిన ప్రయోజనాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చెయ్యలేదు రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలూ, సెకండరీ పాఠశాలలూ, శిక్షణాలయాలూ ఎన్నెన్ని స్థాపించాలో పథకాలు ఐతే, వేసుకున్నాము కాని వాటివల్ల ఏయే లాభాలు వస్తాయో, సరైన అంచనా లేదు బడులు పెంచినంత మాత్రాన విద్యాస్థాయి పెరుగుతుందని ఆశించకూడదు

నేటి కాలాలకాలకు అందరూ పెరిగి పెద్దవాళ్ళయి బాధ్యతలను స్వీకరించగలిగిన ఉత్తమ పౌరులుగా తయారు కావాలి వారు అలవరచుకోవలసిన శీలసంపదకూ, ఆరోగ్యభాగ్యాలకూ విద్యార్థి దశనుంచే శ్రద్ధ చూపేందుకు సిద్ధం చెయ్యాలి వారికి తమ జీవితాన్ని సుఖవంతంగా గడపడానికి తగు ఉద్యోగాలు సంపాదించుకోడానికి వారు పొందిన శిక్షణ తోడ్పడాలి.

ఈ ప్రయోజనాల అవశ్యకతను మన విద్యావేత్తలు అవసరమైనంత గమనించడంలేదు. గమనించినప్పటికి విద్యా పథకాలను రూపొందించే ప్రముఖులు వీటిని గురించి శ్రద్ధవహించలేదు విద్యా విధాన పరిశీలకవ్యక్తులేసిన ఇతర సూచనలలో ఐడిపిల్లలకు మధ్యాహ్న వేళలలో కలగజేస్తున్న లోజన సౌకర్యాలనుకూడా ఇతోధికం చెయ్యాలనిఒకటి ఉంది. పాఠ్యపుస్తకాలు ముచ్చటగా ముద్రించి విద్యార్థులకు అందజేయటం ముఖ్యమైన ఇంగ్లీషు పుస్తకాలకు తెలుగులో చక్కని అనువాదాలు వెలువరించడం, శరీరవ్యాయామమూ, క్రమశిక్షణా, నైతిక పరిపక్వత కార్యావాటి విషయాలపై శ్రద్ధ వహించటం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలనికూడా అభిప్రాయం వెలిబుచ్చారు వీటన్నిటికి మన విధానంలో తగినంత స్థాన లభించడం అవసరం.

ప్రాథమిక, సెకండరీ విద్యా విధానాలను త్వరితగతిన అమలుజరపడంలో జిల్లాపరిషత్తులూ పంచాయితీసమితులూ నిర్వహించవలసినపాత్ర చాలా ప్రముఖమైనది అయినా స్థలు గురుతరమైన మన బాధ్యతలను గుర్తించినవాడు దశలో విద్యాభివృద్ధి సంతృప్తికరంగా సాగుతుంది

విద్యార్థులకు పభుత్వ సహాయం

వరిశీలక సంఘ నివేదికను ప్రచురించడంతో బాటు రాష్ట్రమంత్రిమండలి కొన్ని లాభకరమయిన సముచితమయిన నిర్ణయాలను తీసుకొనడం ముదావహం వాటిమూలంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి పేదకుటుంబాల పిల్లలకీ హైస్కూల్ యస్ యస్ యల్ సి వరకుగానీ, ఉచిత విద్య లభిస్తుంది బుద్ధికుశలు లైన విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాల సంఖ్య 250 నుంచి 7500 వరకూ పెరుగుతుంది. ఉచితవిద్యా ప్రభావం వల్ల ఆర్థికనష్టం సంభవిస్తే దానిని తొలగించడానికి విద్యాసంస్థలకు ప్రభుత్వసహాయం లభిస్తుంది

కుల మత, వర్గ విభేదాలకు అతీత స్థాయిలో యీ విద్యావిధానం పని చేస్తుంది ఇంతవరకు పేద్యాలు తరగతుల వారికి మాత్రమే లభిస్తున్న సగం జీతం స్కాలర్‌షిప్‌లు ఆర్థికంగా వెనకబడినవారికి పిల్లలకందరకూకూడా లభిస్తాయి హాస్టళ్ళు శిక్షణాయాలలోనూ. పాలిటెక్నిక్ సంస్థలలోనూ చదివే విద్యార్థులకూ, మరికొన్ని వ్యవసాయ, పశువైద్య శాస్త్రాలలో ఉన్నత విద్య అభ్యసించేవారికి ఉపకార వేతనాలు దొరుకుతాయి.

ఆర్థికంగా వెనకబడి ఉన్నవారి సమాజాభివృద్ధి కలిగించడం వల్ల మా అగ్రస్థులైన విద్యార్థులకి మరికొన్ని వసతులూ కల్పించడం వల్లనూ యీ కొత్తవిధానాలు గణనీయమైనవని విశ్వసించవచ్చు ఐతే ప్రధానంగా రెండు విషయాలు గమనించాలి ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు చేసుకునే విధానం చాలా సులభంగా ఉండడం ఒకటి వాటిపై విద్యాశాఖవారు త్వరితంగా నిర్ణయాలు చేయడం రెండు, ఇవి సక్రమంగా నిర్వహించబడినవాడు మని విద్యావిధానంవల్ల లాభం ఇతోధికంగా పెరుగుతుందిని విశ్వసించవచ్చు.

సి. వి. హెచ్. రావు

కృష్ణా జిల్లాలో ధాన్యం, బియ్యం రవాణాపై నిర్బంధం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జనవరి 8

మిల్లు యజమానులైన వర్తకులు లేక ఎగుమతి దారులు తమవద్ద ఉన్న బియ్యమును, ధాన్యమును. 40 శాతం సరుకును ప్రభుత్వానికి వొప్పజెప్పినట్లు ధాన్యపు కొనగోలు అధికారివద్ద నుండి ధృవీకరణ పత్రమును పొందనిదే బియ్యమును ధాన్యమును జిల్లాలో ఎగుమతులు చేయ కూడదని నిర్బంధమును విధిస్తూ, స్థానిక జిల్లా కలెక్టరు ఉత్తరువులు జారీచేసినట్లు తెలుస్తోంది.

బియ్యం, ధాన్యములను చేరవేస్తున్న లారీలను, పట్టణపు సరిహద్దులలో ఉన్న వివిధ తనిఖీ కేంద్రములవద్ద అపి నిన్నటి నుండి అవి పట్నంలో ప్రవేశించకుండా చేస్తున్నారు.

నిన్న మధ్యాహ్నంవరకు మూడు ధాన్యపులారీలు, ఒక బియ్యపులారీ ఆటకాయించబడినవి. మొన్నటిదినం కొందరు మిల్లు యజమానులు పూనీ కత్తులను యిచ్చి కొన్ని లారీలను విడిపించుకున్నారు సొంత వినియోగంకోసమైనా ఒకేసారిగా మూడుటన్నులకంటే ఎక్కువసరుకును రవాణా చేయకూడదని కలెక్టరు ఉత్తరువు విధిస్తూంది పైనిబంధనయొక్క ఫలితాంశంగా మొన్నటినుండి స్థానిక మార్కెటులో బస్తా 1కి ఒక రూపాయివంతున ధర పెరిగింది విజయవాడ పట్నంలో ఒక దినానికి వినియోగం నిమిత్తం కావలసిన 8000 బస్తాల సరకునకు గ్రామీణ ప్రాంతాలలోనిమిల్లులపైన ప్రభావంగా ఆధారపడవలసి ఉంటుంది. తమవద్ద నిలువ ఉన్న సరకులో 40 శాతం ప్రభుత్వవరం చేయటానికి సిద్ధంగా ఉన్నప్పటికి, ఈ సరుకు నిర్దిష్ట వరిమాణంలో లేదనే కారణం స్వీకరించటం లేదని గ్రామాలలోని మిల్లుల యజమానులు చెప్పుకున్నారు. సొంత వినియోగం కోసమైనా విజయవాడకు సమీపంలో ఉన్న కాడేపల్లి గ్రామానికి కూడా రవాణా చేయనివ్వటంలేదు. పై ఉత్తరువు యొక్క పరిణామంగా గ్రామాలలోని రైతులు తమ సరుకును బస్తా 1కి పాలుగురూపాయలు నష్టానికి అమ్ముకోవలసి వస్తూంది. ఇది వరకే ఎక్కువ ధరలకు సరుకును కొరిదు చేసిన మిల్లు యజమానులు తమ సరుకును విడుదల చేయటానికి అంగీకరించటం లేదు కాగా రైతులు తమ సరుకును నిలువ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వినియోగ దారులు ఎక్కువ ధరను భరించవలసి వస్తూంది.

టాంగనీకా సివిల్ సర్వీసులో ఆఫ్రికన్ల ప్రాధాన్యానికి స్వస్తి

దారుస్ సలాయ్ (టాంగనీకా)

జనవరి 8 (పి. టి. ఐ)

టాంగనీకా పభుత్వ ఉద్యోగాలలోను, సివిల్ సర్వీసులో ప్రమోషన్లలోను, రిక్రూట్ మెంట్ లోను, ఇతర పౌరుల కన్నా, ఆఫ్రికన్లకు ప్రాధాన్యమిచ్చే ప్రస్తుత విధానాన్ని మార్చు చేయడానికి అధ్యక్షులు నైరెరె ప్రభుత్వ కార్యాలయాలకు రెండు వారాలు గడువు యిచ్చారు.

ఇక ముందు ఉద్యోగాలకు తీసుకునేందుకు కేవలం పౌరసత్వమే పాత్రతదికగా వుండాలని, వివిధ మంత్రిత్వ వర్గాలకు పంపిన ఒక ఉత్తర్వులో శ్రీ నైరెరె పేర్కొన్నారు.

టాంగనీకాకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఉద్యోగాలలో ఆఫ్రికన్లకు ప్రాధాన్యం యిస్తున్నారు ఇక ముందు పౌరులందరిని సమానంగా చూడాలని నైరెరె ఆజ్ఞాపించారు.

రోడ్డు ప్రమాదంలో 15 మంది మరణం

దక్షిణ పెరులో సంఘటన

లిమా, పెరు జనవరి 8 (ఎ ఎఫ్ పి)

దక్షిణ పెరులోని గతక్ కో-ఎరెస్టిపా పట్టణాలమధ్య సంభవించిన రోడ్డు ప్రమాదంలో 15 మంది మరణించారు 30 మందికి గాయాలు తగిలాయి

వారు ప్రయాణం చేస్తున్న బండి గడ్డకట్టిన మంచు మంచి జారివడటంవల్ల యీ ప్రమాదం సంభవించింది.

అమెరికా, రష్యా సైనిక వ్యయం కోత శుభ సూచకం

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రకటన

న్యూయార్క్ జనవరి 8 (రాయిటర్)

సైనిక వ్యయం తగ్గించాలనిఅమెరికా రష్యాలు నిర్ణయం గైకొనడం శాంతి సస్థాపన కృషి మాతన సంవత్సరంలో కొనసాగడాని దోహదకారి అని ఐక్యరాజ్యసమితిప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు

అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తతలు సడలి చర్చాసిద్ధిలేవల చర్యలుగైకొన్నప్పటికీ "పరస్పరావగాహన గరిష్ట స్థితిలో ఉండే స్వర్ణయుగం" ఆరంభమయే సూచనలు ఇంకా కానరాలేదని ఆయన అన్నారు.

మొత్తంమీద మధ్యప్రాచ్య పరిస్థితి "ప్రమాదకరం" గానే ఉన్నదని ఆయన పేర్కొన్నారు ఆ ప్రాంత పరిస్థితిలో ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి "సలహా" తనదృష్టి కేంద్రీకరించవలసిన అవసరం ఏర్పడవచ్చునికూడా ఆయన అన్నారు.

అయితే మధ్యప్రాచ్యంలో ఏ సంఘటనవల్ల శాంతికి భంగం వాటిల్లుతుందో మాత్రం ఆయన వివరించలేకపోయారు. ఐక్యరాజ్యసమితి తమ దేశంలోకి మళ్ళీ చొరబాటానికి ఇజ్రాయిల్ సంకల్పించడం పట్ల ఆదేశానికి అరబ్ రాజ్యాలకు మధ్య సంఘర్షణ కావచ్చనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవే ఆయన ఈ మాట అనిపిక్ టారనివిరోధులకులు భావిస్తున్నారు

"సమితి ఆర్థిక పరిస్థితి అసంతృప్తికరం"

ఐక్యరాజ్యసమితి ఆర్థిక పరిస్థితి "నిరుత్సాహ జనకంగా" ఉన్నదని ఉథాంట్ అన్నారు సమితి బడ్జెట్ లో సుమారు 4,78 42 వేల స్టెర్లింగ్ పౌండులోటు ఉండడమే కాక రెండేళ్ళుగా బకాయిలు చెల్లించని రాజ్యాలకు వోటింగ్ హక్కు రద్దుచేసే అధికారం జనరల్ అసెంబ్లీకి లేకపోవడం కూడా ఈ పరిస్థితికి కారణమని ఆయన అన్నారు రెండేళ్ళుగా బకాయిలు చెల్లించని రాజ్యాలలో రష్యా కూడా ఉన్న విషయం పాఠకులకు విదితమే

"గతంలో సమితినిర్వహించిన శాంతి సంస్థాపనా కార్యక్రమాల పట్ల ఎటువంటి అభిప్రాయంఉన్నప్పటికీ 1964లో సమితి ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచడానికి అన్ని రాజ్యాలు తోడ్పడవలసిన తరుణమిది అని నా విశ్వాసం" అని ఆయన పేర్కొన్నారు.

కొలంబియా యూనివర్సిటీలో ఉథాంట్ ఇవ్వనున్న హామర్ షెల్డ్ స్మారకోపన్యాసంలోని ఒక ఉపన్యాసంలో ఆయన పై విధంగా పేర్కొన్నారు

జాతి వివక్షతపై ప్రకటనకు జనరల్ అసెంబ్లీ ఆమోదించడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు.

ఈ వివక్షత ప్రభుత్వ విధానంగా కొనసాగిస్తున్న దేశం "ఒక్క"టి ఉన్నదని పేర్కొంటూ మిగతాప్రపంచప్రజాభిప్రాయాన్ని పురస్కరించుకొని వారు తమ విధాన మార్చుకోగలరని ఆయన ఆశాభావం ప్రకటించారు అయితే దక్షిణాఫ్రికా పేరును మాత్రం ఉథాంట్ పేర్కొనలేదు.

అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తతల సడలింపు విషయాన్ని ప్రస్తావిస్తూ జనరల్ అసెంబ్లీలో ఇటీవల పశ్చిమ రాజ్యాలు, రష్యా ప్రతినిధులు చేసిన ప్రకటనలు ఈ విషయంలో ప్రోత్సాహకరంగా ఉన్నాయని ఆయన అన్నారు

అణ్వస్త్ర యుద్ధంలో రోదసీ వౌకలను ఉపయోగించరాదనే ఒప్పందం ఒక్కటే నిర్దిష్టమైన ఫలితమని ఆయన అన

ఈనెల 15న బ్రిటన్ గ్రీస్, టర్కీ విదేశాంగ మంత్రుల సమావేశం

లండన్ జనవరి 8 (ఎ పి)

కాటోకూటమి విచ్ఛిన్నత, ప్రతిపక్షాలు తిరిగిపోవడానికి దారితీయకుండా ఉండేవిధంగా సైప్రస్ పరిస్థితిని చక్కదిద్దడానికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం బ్రిటన్ గ్రీస్ టర్కీల విదేశాంగ మంత్రులు వచ్చే సోమవారంనాడు లండన్‌లో సమావేశమౌతున్నారు

సైప్రస్ సైన్యం ఈనెల 15వ తేదీన జరుపతలపెట్టిన పండుగ సంబరాలు పూర్తయ్యేవరకు మూడు రోజులు చర్చలు జరుపుతాయి

ఈ చర్చలకు మంత్రి డోనాల్డ్ సోథబీ అధ్యక్షత వహిస్తారా లేదా అనే విషయం పై వ్యాఖ్యానించడానికి బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న తిరస్కరించారు

మకారియోస్ హెచ్చరిక

టర్కీ జాతీయులు దేశ విభజన కోరే పక్షంలో లండన్ చర్చల నుండి తాము నిష్క్రమిస్తామని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నిన్న ఇక్కడ పత్రికలకు తెలిపారు దేశాన్ని విభజించాలన్నడం జాతీయ దృక్పథం కాదని ఆయన అన్నారు

అల్పసంఖ్యాక వర్గాల హక్కులను గుర్తించే ప్రజాస్వామిక రాజ్యాంగ రూపొందడం అవసరమని ఆయన అన్నారు

ఆళగడ్డ హిందీ ప్రేమి మండలి

ఆళ్ళగడ్డ, జనవరి 8

ఆళ్ళగడ్డ హిందీ ప్రేమి మండలి అధ్యక్షునిగా సర్వసభ్య సమావేశంలో నిన్న సభ్యులు శ్రీ పిల్లి అనంతరాజు అధ్యక్షతన జరిగింది సమావేశములో ప్రస్తుత ఆప్యాయతలు గా స్థానిక హిందీ పండితులు శ్రీ మల్లిరాజు శ్రీ రంగరాజు పోటీపడ్డారు సమావేశములో హిందీప్రేమిమండలి కార్యదర్శి కె చిన్నవెంకటప్పయ్య అధ్యక్షుడు అధ్యక్షుడు అధ్యక్షుడు ఎన్నికలు జరిపినట్లు తెలిపినారు

నిజామాబాద్ ఆటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం

నిజామాబాద్, జనవరి 8

నిజామాబాద్ మండల స్థాయి క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి నిజామాబాద్ కలెక్టర్ శ్రీమతి లీలా రామన్ బహుమతులు పంపిణీ చేసారు

నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ మహబూబ్‌నగర్ హైదరాబాద్ జిల్లాలు యీ క్రీడోత్సవాలలో పాల్గొన్నాయి

ఈ క్రీడావారికి బహుమతులు లభించాయి పుట్‌బాల్ నిజామాబాద్, వాలీబాల్ నిజామాబాద్ కబడ్డీ నిజామాబాద్ బాడ్మింటన్ మహబూబ్‌నగర్ బాస్కెట్‌బాల్ మెదక్,

శ్రీ యం నారాయణరెడ్డి వందన సమర్పణ చేసారు

విజయవాడలో 26న శాస్త్రీ ఆయుర్వేద మహామండలి సభలు

విజయవాడ జనవరి 8

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి సభలు విజయవాడలో ఈనెల 26వ తేదీనాడు జరుగుతవని, ఈ సందర్భంలో వెలువొందిన ఆహ్వానసంచికం అధ్యక్షుడు శ్రీ కొల్లా అప్పారావు సంపాదకుడు విధానకార్యదర్శి శ్రీ దాస్యం వెంకట రామానుజ సూరి ప్రకటించారు

ఈ సభలలో పాలోన్నతులకు ప్రముఖ అధికార అనధికార బాధ్యతలకు ఆయుర్వేద విద్యదెచ్చి వైద్యులకు ఆహ్వానములు పంపబడినవని మహామండలి సభ్యత్వము రెండు రూపాయలు ప్రతినిధి రుసుము మూడు రూపాయలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఆయుర్వేద వైద్యులందరూ తెలిసి సభలలో పాలొని సమావేశాన్ని జయప్రదంగా నొనపాలనాలని అధ్యక్షులు కోరినారు

నికోసియాలో గ్రీక్ తుర్క్ వాడల మధ్య స్వేచ్ఛగా రాకపోకలకు ఏర్పాట్లు

నికోసియా జనవరి 8 (ఎ పి)

నికోసియాలో గ్రీక్ తుర్క్ జాతీయుల వాడల మధ్య నెలకొల్పిన ముళ్ళతీగలను తొలగించడానికి ఇరు పక్షాల వారు అంగీకరించారు విదేశాల చర్చలకు దారితీసిన ఈ పరిణామానికై ఏర్పాటు చేసిన సాయుధాలను ఉపసంహరించ కోవడానికి కూడా ఉభయ పక్షాలూ అంగీకరించాయి.

ఇరు పక్షాల వాడలమధ్య స్వేచ్ఛగా రాకపోకలు జరిగే అవకాశాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ఆశయం నికోసియాలో రెండుకోట్ల మామూలు పరిస్థితి నెలకొనవలసిందని శిక్షిస్తున్నట్టు బ్రిటిష్ హైకమిషనర్ సర్ అర్థర్ క్లీరీ ప్రకటించారు.

ఫిలిప్పైన్స్ ప్రెసిడెంటుతో డాక్టరు సుకరో సుహృద్భావ చర్చలు

మనీలా జనవరి 8 (ఎ పి)

ఇండోనేషియా ప్రెసిడెంటు డాక్టరు సుకర్నో ఫిలిప్పైన్స్ ప్రెసిడెంటుడయోసడో మకాపాగల్ యిన్నాళ్ళ జరిగిన అధికార సమావేశంలో రెండు గంటలకు పైగా సంభాషణలు జరిపారు

రాజకీయ ఆర్థిక వ్యవహారాల సమావేశంలో చివరకై ప్రత్యేక సాయిలలో ప్రతినిధివర సభ్యులు యిన్నాళ్ళ తిరిగి కలుసుకుంటారు

గత ఆగస్టులో మలేసియా మలేషియా సమాఖ్య సమావేశంలో కుదుర్చుకొనిన ఒప్పందము అంశాలపై సమీక్షించడానికి ఇండోనేషియాలోను ఫిలిప్పైన్సులోను జరిగిన సంఘటనలను గురించి సమగ్రమైన సమీక్షలను సమర్పించటంతో ప్రతినిధి వర్గాలు భావనను పొందించినట్టు తెలియజేశారు జాతీయ వ్యవహారాలను ఫిలిప్పైన్స్ విదేశాంగ కార్యదర్శి పెల్వజార్ పి. లోపెజ్ చెప్పారు

మలేషియా మధ్యభాగంలో జరుగుతున్న సమస్యలు మైత్రి పురస్కారాలు సమావేశాలు గురించి చర్చలు జరుగుతున్నట్టు శ్రీ లోపెజ్ వెల్లడించారు

గత ఆగస్టు మాసంలో జరిగిన శిఖరాగ్రసమావేశంలో మలేసియా మధ్య వివాదాస్పదమైన సమస్యలు పరిష్కృతమైనట్టు ప్రకటించారు

రాజకీయ ఆర్థిక వ్యవహారాల సమావేశంలో చివరకై ప్రత్యేక సాయిలలో ప్రతినిధివర సభ్యులు యిన్నాళ్ళ తిరిగి కలుసుకుంటారు

"ఫ్రాన్సు కృషివలన మేము అఖిల దిక్సువ్వాము కాంబోడియాకు అరిక సైనిక సహాయపడ్డ తమను సమర్థించి జాతీయ సమస్యలను స్వాతంత్ర్యతను అఖిల విధానము భద్రపరచటానికి ఫ్రాన్సుచూపుతున్న ఆసక్తి మరువలేక పోతున్నది అనుకుంటున్నాము"

స్వామి వివేకానందునకు శ్రీ ఎస్. కె. సేన్‌గుప్త నోబెలు

(ఆంధ్రభూమి విశేషిని)

విజయవాడ జనవరి 8

నేటి వైజ్ఞానిక యుగంలో కూడా తత్వశాస్త్ర వేత్తలైన రామకృష్ణ వివేకానంద ప్రవృత్తుల ఉపదేశములను మానవులు శ్రద్ధాపూర్వకంగా అనుసరించి ఆధ్యాత్మిక విమోచన పొందవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం తరపున పత్రికా వార్తాప్రతినిధి శ్రీ కాంతిలాల్ పాటుపడుతున్నట్టు తెలుస్తున్నది పరిశ్రమ ఆర్థిక పరిస్థితులలో మార్పు తెచ్చుటకు ఈ విధానం ఉపకరించగలదని ఆయన అభిప్రాయపడ్డారు

ఇండియా రేడియో డైరెక్టరు శ్రీ ఎస్ కె సేన్ గుప్త ఈనెల 6వ తేదీన విజయవాడ స్థానిక రోటరీక్లబ్ యాజమాన్యం కల్పించిన స్వామి వివేకానంద శతజయంతి ఉత్సవ సమావేశంలో ఉపన్యసిస్తూ తెలిపారు

రాజకీయవాదులు స్వామి వివేకానందుని బోధనలకు వివరాత్మక వ్యాఖ్యానములు చేయగా ఆయన 'నిర్మితిగల గొప్ప భక్తుడని పర్యవసించడానికి శ్రీ సేన్ గుప్త విచారం వెలిబుచ్చారు

స్వామి వివేకానంద శతజయంతి సందర్భంలో ప్రజాసామాన్యమునుమాత్రమే ప్రత్యేకంగా రోటరీ సభ్యులు గుర్తించి శ్రద్ధాసక్తులైనందుకు చాలని శ్రీ సేన్ గుప్త తెలిపారు. రోటరీ సభ్యులు దేవుడ్ని పూజించడం మానవ సేవ అనబడేదిగా మైంది. కాని అది మాత్రంలో సంతృప్తి పొందకూడదు రోటరీ సభ్యులైన మేము పట్టకూడా అగ్నిలాంటి

అరుణిక రాష్ట్ర సాంకేతికయుగం సమకూర్చిన మహిత సంపదకు స్వామిజీ విముఖులుకాడు మనజీవితం. జీవిత దృక్పథాలు. బాహుళ్యస్థాయిలో పారిశ్రామికాభివృద్ధి మొదలైన విషయాలలో పాశ్చాత్య పద్ధతిని సమర్థించినప్పటికీ మన ఆధ్యాత్మిక సంప్రదాయము నకు దూరస్థులముగా కూడదని ఆయన వివరించారు

స్వామి వివేకానంద జీవితంలో శాస్త్రీయ దృక్పథాన్ని మలుచుకొనిన మహావ్యక్తి భగవత్తుని ఉనికిని గురించి ఆయన దృష్టాంత నిరూపణకై అన్వేషించారు "భగవత్తుని నీవు చూచావా? అనే ప్రశ్నకు శ్రీ రామకృష్ణుల వల్ల ఆయన సమాధానం పొందారు మన ఉపనిషత్తులు వేదములు భగవద్గీత. అన్నీ భగవత్సాక్షాత్కారము పొందడమని నిర్ద్వంద్వంగా ప్రకటిస్తున్నాయి సాధకునిలో దృఢసంకల్ప మాత్రం అవసరం

ఈ సమావేశానికి రోటరీక్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ గోపాలరావు అధ్యక్షత వహించారు డాక్టరు రాగంటి సూర్య నారాయణమూర్తి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

నిజామాబాద్‌లో నెల నెలా పత్రికా గోష్ఠి ఏర్పాటుకు నిర్ణయం

ప్రెస్ ఎక్రెడిటేషన్ కమిటీ తీర్మానం

నిజామాబాద్, జనవరి 8 (ఎ.ఎన్ ఎస్)

నిజామాబాద్ జిల్లా ప్రెస్ ఎక్రెడిటేషన్ కమిటీ సమావేశం కలెక్టర్ శ్రీ బి. ఎన్ రామన్ అధ్యక్షతన శనివారం జరిగింది.

"ప్రజా" పత్రిక ఎడిటర్ శ్రీ అబిద్ అన్నారికి. "మిలాప్" పత్రిక విలేఖరి శ్రీ గుండా చారికి ప్రెస్ ఎక్రెడిటేషన్ కార్డులను యివ్వటానికి సమావేశం అంగీకరించింది

జిల్లా ప్రజాసంబంధాల అధికారి రూపొందించిన ఆరురోజుల జిల్లా పర్యటన కార్యక్రమాన్ని సమావేశం ఆమోదించింది

నిజామాబాద్‌లో నెల కొకసారి పత్రికా గోష్ఠి ఏర్పాటు చెయ్యడానికి అంగీకరించారు జిల్లా కలెక్టరు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఈ గోష్ఠిలో ప్రసంగిస్తారు.

కాంబోడియాకు సైనిక సహాయంపట్ల అమెరికా హర్షం

వాషింగ్టన్ జనవరి 8 (ఎ పి)

తటస్థ రాజ్యమైన కాంబోడియాకు సైనిక సహాయం చేయకూడదని ఫ్రాన్సు ఒప్పందం కుదుర్చుకున్నదని మరికొంత ఇవ్వాళ అధికారికంగా వెల్లడించింది

ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ రాబర్టు మెక్లోస్కెయిలా ప్రకటన చేశారు

"ఫ్రాన్సు కృషివలన మేము అఖిల దిక్సువ్వాము కాంబోడియాకు అరిక సైనిక సహాయపడ్డ తమను సమర్థించి జాతీయ సమస్యలను స్వాతంత్ర్యతను అఖిల విధానము భద్రపరచటానికి ఫ్రాన్సుచూపుతున్న ఆసక్తి మరువలేక పోతున్నది అనుకుంటున్నాము"

అటవీ సంపదకై 2 వేల మైళ్ళ ప్రాంతంలో సర్వే

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం సిఫార్సు

(ఆంధ్రభూమి విశేష ప్రతినిధి)

న్యూఢిల్లీ జనవరి 8

అటవీ సంపదకై అన్వేషణ జరిపేటందు మొత్తం 2200 చదరపు మైళ్ళ ప్రాంతంలో సర్వేజరపాలని కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫార్సు చేసినట్టు తెలుస్తున్నది

ఎక్స్‌రాయ్ సమితి నిపుణుల సహాయంతో కేంద్రప్రభుత్వ ఈ సర్వే జరుపుతుంది ఈ కార్యక్రమం నిర్వహణకు వలసిన ఆర్థిక సంపత్తిని సమితి ప్రతిపాదించి మందే భారత ప్రభుత్వానికి సమకూరుస్తారు ఈ పథకాన్ని జయప్రదం జరుపవలసి ఉన్నది

ఈ పథకాన్ని అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం మంచి పూర్తిగా సహకరించి లభి పనిచేయవచ్చు ఈ పథకాన్ని అమలు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం తత్పరపడుతున్నట్టు తెలుస్తున్నది పరిశ్రమ ఆర్థిక పరిస్థితులలో మార్పు తెచ్చుటకు మేలు జరగవలసి ఉన్నది

ప్రభుత్వం నిధులు వెచ్చించి పూర్తిగా సహకరించి ప్రభుత్వం ఈ సర్వేను జరుపుతుంది ఈ సర్వేకు అయిదు సంవత్సరాలు పట్టవచ్చు ఈ పథకాన్ని అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం తత్పరపడుతున్నట్టు తెలుస్తున్నది పరిశ్రమ ఆర్థిక పరిస్థితులలో మార్పు తెచ్చుటకు మేలు జరగవలసి ఉన్నది

ఈ పథకాన్ని అమలు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం తత్పరపడుతున్నట్టు తెలుస్తున్నది పరిశ్రమ ఆర్థిక పరిస్థితులలో మార్పు తెచ్చుటకు మేలు జరగవలసి ఉన్నది

ఈ పథకాన్ని అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించి లభి పనిచేయవచ్చు

పదవీ భేదాల కారణంగా రాజీనామా చేయలేదు

నేపాల్ మాజీ ప్రధాని తులసిగిరి వివరణ

ఖాట్మాండు జనవరి 8 (పి టి ఐ) పదవుల విభజనపట్ల తానీ రాజీనామా ప్రతిపాదన వ్యక్తిగతంగా తానీ అభిప్రాయభేదాలు వచ్చిన కారణంగానే విధానసభకు తాను రాజీనామా ఇచ్చానని నేపాల్ మాజీ ప్రధాని డాక్టర్ తులసిగిరి ఖండించారు.

నేపాల్ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో పేర్కొన్న ప్రసంగిస్తూ ఆయన పై విధంగా ఖండించారు.

దౌత్యాధికారిగా నియామకం కావాలని వాంఛిస్తున్నానని వచ్చిన వార్త కూడా యదార్థం కాదని ఆయన ఖండించారు పంచాయతీ వ్యవస్థ విజయవంతంకావడానికే జనరిఫారం వోటింగ్‌లో కూడా తాను కృషిచేస్తానని ఆయన అన్నారు.

తన స్వీయ అభ్యర్థనపై ప్రధాని పదవీ బాధ్యతలనుండి తప్పించిన దక్షిణ రాజులకు అయన కృతజ్ఞత తెలిపినట్టు కూడా ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

రాజకీయ భేదాలను విడుదల చేయవలసినదిగా రాజ్యసభ సభ్యుడు మాజీ విదేశాంగ మంత్రి అయిన శ్రీ రిషికేష్ షా తిరిగి అభ్యర్థించినట్టు ఖాట్మాండు దినపత్రిక పేర్కొన్నది.

పదవీచ్యుతుడైన ప్రధాని బి పి కోయిరాలాతో పాటు పిక్కుమ్ది రాజకీయ కార్యకర్తలు నిర్బంధంలో వున్నారు.

రాజకీయ భేదాలను విడుదల చేయవలసి

కైరోలో ఎయిర్ మార్షల్ ఇంజనీర్‌కు విందు

కైరో జనవరి 8 (పి టి ఐ)

భారత వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ ఎఎం ఇంజనీర్ ఈగమనాన్ని పురస్కరించుకొని అయనకు గౌరవార్థం, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో భారత రాయబారి రాయబారి శ్రీ అజీజ్ హుసేన్ ఇక్కడ విందు ఏర్పాటు చేశారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ మంత్రిమండలి సభ్యులు, ఉన్నత రక్షణశాఖాధికారులు సెక్రటరీ జనరల్ ఈ విందుకు హాజరైనారు

ఎయిర్ మార్షల్ ఇంజనీరు గురువారం కాబుల్ ప్రెసిడెంటు జాహిర్ షాను కలుస్తారు.

దేవరకొండ ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

దేవరకొండ జనవరి 7

దేవరకొండ ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశము కేంద్ర ప్రాథమిక పాఠశాలలో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ డి. పాండురంగారావు అధ్యక్షతన ఈ నెల 5వ జరిగినది సంఘ కార్యదర్శి శ్రీ పి ఎస్ ప్రసాద్ నివేదిక సమర్పించారు దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు. 1963 64 కు నూతన కార్యవర్గపు ఎన్నికలు జరిగినవి. శ్రీ కె సుబ్బారావు అధ్యక్షులు శ్రీ డి పాండురంగారావు ఉపాధ్యక్షులు శ్రీ పి సద్గురు ప్రసాద్ కార్యదర్శి శ్రీ మహ్మద్ హసీన్ కార్యదర్శి శ్రీ వి ఉమ్మయ్య కోశాధికారిగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. శ్రీ ఎం లక్ష్మయ్య ఎన్నికల నిర్వహణాధికారిగా వ్యవహరించారు. ఉపాధ్యాయ సంఘ సంయుక్త కార్యదర్శి నల్లగొండ పరిషత్తు శ్రీ వి నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ ఫిబ్రవరి నెలలో నల్లగొండలో జరుగబోయే విద్యా మహాసభ ఉద్దేశాలను వివరముగా చెప్పారు విద్యామహాసభలో ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని. ఉపాధ్యాయులందరు రు 1-0-0 చొప్పున విరాళము ఇవ్వాలని అభ్యర్థించారు సంఘ కార్యదర్శి శ్రీ వి. ఎస్ ప్రసాద్ వందన సమర్పణ గావించారు

అయూబ్ పెషావర్ పై క్రిస్టియన్ సైన్స్ మానిటర్ విమర్శ

న్యూయార్కు జనవరి 7 (పి టి ఐ)

భారత దేశాన్ని ఆసియా దేశాలలో ఏకాకిని చేయడానికి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రయత్నిస్తున్నాడని అదే సమయంలో కమ్యూనిస్టు చైనాతో సరిహద్దులు పెంచుకోవటంద్వారా అమెరికా తన మాట వినేటట్లు చేసుకోవడానికి కూడా ఆయన ప్రయత్నిస్తున్నాడని క్రిస్టియన్ సైన్స్ మానిటర్ పత్రిక ప్రకటించింది.

"భారత పాకిస్తాన్ మధ్య వైరం" అనే శీర్షికతో ప్రొఫెసర్ ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగోల్ చర్చలను అయూబ్ ఖాన్ ప్రతిపాదనను పోల్చి చూపిస్తూ అమెరికా తప్పిస్తున్న రక్షణవల్లనే అయూబ్ ఖాన్ ఇలా నియంతలకు వ్యాపారి ప్రవర్తిస్తున్నాడని పత్రిక వ్రాస్తూ ఇరు దేశాల మధ్య ఆధారపడి ఉన్న సమస్యలన్నిటిని అయూబ్ ఖాన్ మాట్లాడకూడదని ఆ పత్రిక సూచించింది.

ఎమ్మిగనూరు పంచాయతీ సమితి మేలా ఉత్సవము

ఎమ్మిగనూరు జనవరి 7

శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవ సందర్భమున స్థానిక పంచాయతి సమితి వారు ఏర్పాటుచేసిన మేలా ఉత్సవములో సమితి అధ్యక్షుడైన ఏర్పాటుచేయబడిన వస్తుప్రదర్శనశాలకు కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ ఖాదరు ప్రారంభోత్సవము జరిపారు పంచాయతిసమితి అధ్యక్షులు శ్రీ కే ఆర్ హనుమంతరెడ్డి కలెక్టరుగారికి జిల్లా పరిషత్తు చైర్మెన్ శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి ఘనస్వాగతం మిచ్చారు

ప్రదర్శనశాలలోని విశాలమైన కలెక్టరుగారు మరియు తదితర ప్రముఖులు అతిఉత్సాహముతో తిలకించారు అన్నిటిలోను యస్ జి ప్రదర్శనవారు ఏర్పాటు చేసిన పెర్గూసన్ ట్రాక్టరులాగ ఆకర్షణీయంగా ఉన్నది ముఖ్యంగా డైరెక్టరులేట్ పశుసంవర్ధక శాఖ వారు పశువుల ఆరోగ్యము చూపే ప్రదర్శనం రైతులను ఆకర్షించుతున్నది

సభను ప్రారంభించిన సమితి అధ్యక్షులు శ్రీ హనుమంతరెడ్డి ఈ మేలాకు అరుగు ఖర్చులన్నీ పోను ప్రజల సహకారముతో వసూలు అగుతాయి అన్నారు గవర్నమెంటు వారి దానమును ఏ మాత్రము వ్యయం అవలేదని చెప్పారు.

కలెక్టరు సమితి వివిధ రంగాలలో చేసిన కృషిని ప్రశంసిస్తూ ఇట్లే ప్రతి సమితి కూడ ప్రజల ఆదరణను సహకారమునుపొంది దిగ్విజయముగా నడుపవలెనని ఆశిస్తున్నాను అన్నారు ముఖ్యముగా ఈ సమితి వ్యవసాయ రంగములో చేసిన అభివృద్ధిని పొగడారు ఈ సందర్భము వ్యవసాయ చిత్రణ శాఖవారి శ్రీ వి రంగారావుగారు బి ఎస్ సి (ఎ జి) పోటీ కార్యాలయ పశువులకు అధిక లాభమును పొందగలు "ఆ డ్రూస్" పేలెడు ప్రతి విస్తరణము ద్వారా నిరంతర కృషి చేసి ఎకరాకు సగటు నికర అదాయము 1000 రూపాయలవరకు చూపించిన దక్కుగాను బంగారు పతకమును బహుమతి పొందిరి

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిగారు ప్రసంగిస్తూ ఈ విస్తరణ శాఖవారి చేసిన కృషి అద్భుతమైనదని వివిధ రంగాలలో పరిశోధనలు అధికారులుకూడ ఇట్లే నడిచేసిన యెడల వ్యవసాయిరాజ్యము దిగ్విజయముగా నడుస్తుందని వ్యక్తపరచారు అధికారులలో వుండే జాప్యమువల్ల నే అమితవ్యయ ప్రయాసములతో పొందినవి తులు దెబ్బతిటున్నవని రెండు బ్లాకులను ఒటిగా విలీనము చేయడములో గవర్నమెంటువారి ఉద్దేశ్యములో ఇది కూడా కారణమని చెప్పారు.

బ్యాంకుల జాతీయకరణపై భేదాభిప్రాయాలు

(1వ పేజీ తరువాయి)

మైతే కార్మికులకు కూడా సమాచారం పొడిగించి చర్చను ముగించడం జరుగుతుందని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ అన్నారు

దేశ ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు పురోగమించాలంటే సంఘటితశక్తులను అణచి వేయవలసి ఉంటుందని అవసరమైతే అందుకు చట్టం కూడా చేయవలసి ఉంటుందని అన్నారు ప్రతినిధి శ్రీ ప్రపుల్ల గోస్వామి అన్నారు

